పత్రికాప్రకటన కాకినాడ, జూలై 9, 2018.

ప్రజల నుండి మీ కోసం(ప్రజావాణి) కార్యక్రమం ద్వారా స్వీకరించిన ప్రజా సమస్యలు, వ్యక్తిగత సమస్యలు, సామాజక సమస్యలు వంటి అర్జీలు, ఫిర్యాదుల పై తక్షణమే చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కార్తికేయ మిశ్రా అధికారులను ఆదేశించారు.

సోమవారంనాడు కాకినాడ కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన మీ కోసం కార్యక్రమం ద్వారా భూ సమస్యలు, వ్యక్తిగత, సామాజిక సమస్యలు, వృద్ధాప్య, వితంతు, వికలాంగ పింఛన్లు, ఇళ్ళ స్థలాలు, ఇళ్ళపట్టాలు తదితర సమస్యలకు సంబంధించి ప్రజల నుండి 289 దరఖాస్తులు, ఫిర్యాదులు కలక్టర్ కార్తికేయ మిశ్రా , జాయింట్ కలెక్టర్ ఎ.మల్లిఖార్జున స్వీకరించారు. ఈ సందర్భంగా కలక్టర్ కార్తికేయ మిశ్రా మాట్లాడుతూ మీకోసం కార్యక్రమం ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతా అంశంగా ప్రజా సమస్యలు సత్వర పరిష్కారానికి చేపట్టిన కార్యక్రమమని, ప్రజల నుండి స్వీకరించిన ఫిర్యాదులపై అధికారులు వ్యక్తిగత శ్రద్ధ తీసుకుని వాటిని అదే వారంలో పరిష్కరించి అర్జీదారులకు తెలియజేయాలని అధికారులను ఆదేశించారు. గతవారంలో ప్రజల నుండి స్వీకరించిన ఫిర్యాదులు పై తీసుకున్న చర్యల నివేదికలు తీసుకురావాలని అదేశించారు. అలాగే వీడియో కాన్ఫరెన్స్‌ద్వారా డివిజన్, మండలాలలో జరుగుతున్న మీ కోసం, అర్జీల పరిష్కారం గురించి తీసుకున్న చర్యలు గురించి సమీక్ష చేసి కలెక్టర్ ఆదేశాలు జారీ చేసారు.

రంగంపేట మండలం జి.దొంతమూరు శివారు గ్రామానికి చెందిన బాలవరం నివాసి గుత్తులమంగను గ్రామంలోని కొందరు తనకు సాంఘిక బహిష్కరణ వేటు వేసి, తనను అవమానపరస్తూ ఇల్లు ఖాళీ చేసి పొమ్మంటున్నారని ఈ విషయమై తనను బెదిరిస్తున్న వారిపై చర్య తీసుకుని న్యాయం చేయాలని కోరుతూ కలక్టరుకు దరఖాస్తు అందజేసారు. ఈ విషయమై రంగంపేట తాహసిల్థారు, పోలీస్ శాఖ స్టేషన్‌హౌస్ ఆఫీసరును వెంటనే తగు చర్యతీసుకుని ఆమె సమస్యను పరిష్కరించాలని కలక్టరు ఆదేశించారు. కాకినాడ పట్టణ పరిధిలోని గొల్లపేటకు చెందిన బి.పార్వతి తొమ్మిదొవతరగతి చదువుచున్న తన కుమార్తె ఈ నెల 3వ తేదీన స్కూలు కు వెళ్లి ఇంటికి తిరిగిరాలేదని, మేమ వెతికి వెతికి ఆచూకి తెలియక పోలీసు కేసు పెట్టామని, ఇంతవరకు మాఅమ్మాయి తిరిగి రాలేదని, పోలీసువారు మాఅమ్మాయిని వెంటనే వెదికి అప్పగించాలని కోరుతూ కలక్టరుకు దరఖాస్తు అందజేసారు. ఈ మేరకు జిల్లా పోలీసు సూపరింటండెంట్ సత్వరచర్య తీసుకోవాలని కలక్టరు సూచించారు. మండపేట మండలం వేములపల్లి గ్రామంలో పెంకుటిల్లు స్థలంను కొనుగోలు చేసుకున్నామని విజయవాడకు చెందిన నంబూరురాణి తన దరఖాస్తులో తెలియజేస్తూ ఈ విషయమై తన స్థలాన్ని వేరొకరిదంటూ ఫిర్యాదు మేరకు తనను తరచూ పోలీసు స్టేషన్‌కు హాజరు కావాలని పోలీసు స్టేషన్ నుండి కోరుతున్నారని ఈ విషయంలో పోలీసులు తనపై ఒత్తిడి తీసుకురాకుండా చూడాలని కోరుతూ దరఖాస్తు చేసారు. ఈ విషయమై జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ చర్య తీసుకోవాలని కలక్టరు సూచించారు. కరప గ్రామంలో సర్వే నెం.248 స్థలంలో ఉన్న కాలువను ప్రభుత్వస్థలమును కొందరు ఆక్రమించారని అందువలన రైతులు ఇబ్బంది పడుతున్నారని ఆయా ఆక్రమణలు, రైతులకు అడ్డంగా ఉన్న అక్రమంగా కట్టిన ట్రాన్స్‌ఫార్మర్‌ను తొలగించాలని కోరుతూ కరప గ్రామప్రజలు దరఖాస్తు అందజేసారు. ఈ విషయమై జిల్లా పంచాయితీ అధికారి చర్య తీసుకోవాలని జాయింట్ కలక్టర్ ఎ.మల్లిఖార్జున ఆదేశించారు. పెదపూడి మండలం అచ్యుతాపురం గ్రామంలో నెం.3,4 గల చౌకదుకాణాల డీలర్లు ఉదయంపూట షాపులు తెరవడం లేదని సాయంత్రం 5గంటల నుండి తెరుస్తున్నారని గ్రామస్తులు దరఖాస్తు చేసారు. ఈ విషయమై తహసిల్థారు, పౌరసరఫరాల అధికారులు వెంటనే తనిఖీ చేసి రేషన్‌షాపులు ఏ యే సమయంలో తెరుస్తున్నారో, ఏ ఏమేమి సరకులు ఇస్తున్నారో నివేదిక ఇవ్వాలని జాయింట్ కలక్టర్ మల్లిఖార్జున ఆదేశించారు.

రాజమహేంద్రవరం అర్బన్ మండలం ఆల్కాట్ గార్డెన్స్ నివాసి జె.డి.వి.ఎస్.సుధీర్‌రెడ్డి 2017 గ్రూప్-4 నియామకాలలో భాగంగా వికలాంగ బ్యాక్‌లాగ్ ఖాళీలలో మెరిట్ ప్రకారము ఎంపిక చేయబడితినని రాష్ట్రఎఫిలియేట్ అథారిటీకి వైకల్య శాతం ధృవీకరణ చేయుట ఖచ్చితత్వము గురించి మెడికల్‌బోర్డుకు 19-12-2017 తేదీన విశాఖపట్నం గవర్నమెంట్ రీజనల్ కంటి హాస్పటల్‌కి పంపించగా, పరీక్ష అనంతరం నివేదిక పంపియున్నారు. నాకు నియామక ఉత్తర్వు పంపనందున న్యాయం చేయాలని కోరుతూ కలక్టర్‌కు ఫిర్యాదు చేయగా, పరిశీలించి తగు చర్యలు చేపట్టాలని వికలాంగ, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఎడిని కలక్టరు ఆదేశించారు. గొల్లప్రోలు మండలం చేబ్రోలు గ్రామానికి చెందిన యేడిద నాగరాజు కుమారుడు అప్పారావు, నాగభూషణం తదితరులు అసెస్‌మెంటు నెం.1196, ఇంటి నెంబరు 9-133లో గల ఆస్తి తమ నలుగురు అన్నదమ్ములు సమానంగా పంచుకొనగా తమ తమ్ముడు రాంబాబు స్థలం ఇవ్వనని గొడవపెడుచున్నందున కుల పెద్దలకు చెప్పగా వారి మాట విననందున న్యాయం చేయాలని కలక్టరుకు అర్జీని సమర్పించగా కాకినాడ ఆర్‌డిఓను విచారణ జరిపి తగు చర్యలు చేపట్టాలని కలక్టర్ ఆదేశించారు. రావులపాలెం మండలం రావులపాలెం గ్రామానికి చెందిన మల్లిడి సత్యనారాయణ రెడ్డి లక్ష్మీపోలవరం గ్రామం నందు గల భూమిని అగ్రికల్చర్ మార్కెట్ యార్డ్ నిమిత్తం తీసుకుని నష్టపరిహారం సొమ్ము చెక్కులు పంపగా అదే పేరు గల తమ బంధువు వాటిని తీసుకొన్నారని, దానిని తిరిగి తాత గారికి ఇప్పించాలని సత్తి ఉదయ ప్రకాశరెడ్డి కలక్టరుకు అర్జీని

అందజేయగా, అమలాపురం ఆర్‌డిఓ ఈ విషయమై విచారణ చేసి నివేదికను 15 రోజుల్లో అందజేయాలని కలక్టరు ఆదేశించారు. కాకినాడ రూరల్ మండలం ఇంద్రపాలెంకు చెందిన అముజూరి దుర్గా రామ్ తన తండ్రి పోర్టు శాఖలో లస్కరుగా పని చేస్తూ కన్పించకుండా పోయారని, 7 సంవత్సరాలు దాటి నందున 2016వ సంవత్సరంలో పోర్టు అధికారులు సదరు వ్యక్తి కన్పించలేదని, తహశిల్దారుకు, కుటుంబ సభ్యుల సర్టిఫికేట్ ఇచ్చారన,తల్లినీ, నానమ్మను పెంచవల్సిన బాధ్యత తన మీదనే ఉందని, జీవనాధారం కొరకు ఉద్యోగం మంజూరు చేయాలని కోరగా పోర్టు డైరక్టరును విచారణ జరిపి తగు చర్యలు చేపట్టాలని కలక్టరు సూచించారు. పిఠాపురం మండలం చిత్రాడ గ్రామానికి చెందిన అనుపోజు నాగభూషణాచార్యులు తన తమ్ముడు ఉమ్మడి ఇంటిని తనపేరున దొంగపత్రములు సృష్టించి ఆస్తిని స్వాధీనం చేసుకున్నాడని ఎన్‌హెచ్ -216 రోడ్డుకు 24 చ.గ. స్వాధీనపరుచుకుని యున్నారని, నష్ట పరిహారము తన తమ్ముడునకు, తనకు సమామంగా పంచాలని కోరుతూ కలక్టరుకు అర్జీని సమర్పించగా, కాకినాడ ఆర్‌డిఓను పరిశీలించి తగు చర్యలు చేపట్టాలని కలక్టరు ఆదేశించారు. తుని మండలం కొండవరపు పేట కు చెందిన ఎత్తుల మంగ అంగన్‌వాడీ హెల్పర్‌గా పని చేస్తున్నారని అంగన్‌వాడీ టీచర్ అనారోగ్య కారణాల వల్ల రిజైన్ చేసి నందున టీచర్ పోస్టు ఇవ్వాలని కోరుతూ కలక్టరుకు అర్జీని సమర్పించగా ఐసిడిఎస్ పిడిని పరిశీలించి తగు చర్యలు చేపట్టాలన్నారు. రాజవొమ్మంగి మండలం క్రింద పంచాయతీ కి చెందిన దాసరి నాగరాజు గతంలో తన ఇల్లు కాలిపోయిందని,దానిలో రేషన్ కార్డు, ఇంటి పట్టా భూమి పట్టాలు కాలి పోయాయని,తహశిల్దారు, అడంగల్‌నిబట్టి 1బి ఇచ్చారని పట్టాదారుపాసు పుస్తకాలు ఇవ్వాలని కలక్టరు అర్జీని సమర్పించగా రాజవొమ్మంగి తాహిసిల్థార్ ను ప్రభుత్వ ఆదేశాల ప్రకారం పట్టా మంజూరు చేయాలని కలక్టరు కార్తికేయ మిశ్రా ఆదేశించారు. కె.గంగవరం మండలం సత్యవాడ గ్రామంనకు చెందిన పెదపాటి వీరవెంకట సర్వరాయుడు భార్య మంగాదేవి రాజానగరం మండలం జి.యర్రంపాలెం గ్రామం సర్వే 307/1 లో 1-50 సెంట్ల ఉందని భూమి లోనికి వెళ్లకుండ వల్లభనేని శరత్ కుమార్ అడ్డుకుంటున్నారని దారి మార్గం కల్పించాలని కలక్టరుకు ఫిర్యాదు చేయగా రాజమహేంద్రవరం సబ్ కలక్టరును విచారణ జరిపి తగు చర్యలు చేపట్టాలని కలక్టరు ఆదేశించారు. కోరుకొండ మండలం మునగాల గ్రామానికి చెందిన నాగులాపల్లి నాగేశ్వరరావు కుమారులు శివన్నారాయణ, విష్ణుమూర్తి సర్వే నెం.281/1లో 5-11సెంట్లు భూమి దేవస్థానం భూమి నిషేదం భూమి అని నమోదు చేసారని ఆ భూమి విషయమై పరిశీలించి నిషిద్ధ భూమి జాబితా నుండి తొలగించి న్యాయం చేయాలని కలక్టరుకు అర్జీని సమర్పించగా జాయింట్ కలక్టరును 22 ఎ ప్రకారం పరిశీలించి తగు చర్యలు చేపట్టాలని కలక్టరు ఆదేశించారు. రంపచోడవరం మండలం ఇల్లపల్లికి చెందిన బొరగ బాపిరాజు దొర సదరు గ్రామంలో 25.39 ఎకరాల భూమి బొరగ సత్యనారాయణ అనే నాసోదరుడు ప్రభుత్వ టీచరుగా పనిచేస్తూ మాసోదర సోదరీలు 7గురుకు తెలియకుండా రిజిస్ట్రేషన్ చేయించుకొనుటకు ప్రయత్నంచేయుచున్నాడని వారికి ఎటువంటి జీవనాధారం లేదని కలక్టరుకు ఫిర్యాదు చేయగా రంపచోడవరం పి.ఓ ఐటిడిఎ వారిని కౌన్సిలింగ్ జరిపి పరిష్కరించాలని కలక్టరు వీడియో కాన్ఫరెన్సింగ్ ద్వారా ఆదేశించారు.

సోమవారం గ్రీవెన్స్‌కు జిల్లా అధికారులు, తాహసిల్థార్లు సకాలంలో హాజరుకావాలని, విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు చేపడతామని జాయింట్ కలక్టరు ఎ.మల్లిఖార్జున ఆదేశించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న గ్రీవెన్స్ కార్యక్రమంనకు అధికారులందరూ సమయపాలన పాటించాలని, గ్రీవెన్స్‌కు సకాలంలో హాజరు కాకపోతే వారిపై తగు చర్యలు చేపడతామని జేసి హెచ్చరించారు. అమలాపురం డివిజన్ ఐ.పోలవరం తహశిల్దారుకు ఒకే అంశం కు చెందిన అర్జీ నాలుగు పర్యాయాలు వచ్చిందని దీని పై సంబంధిత తహశిల్దారు స్పందించనందున ఈ రోజు మధ్యాహ్నం వచ్చి తనను కలవాలని జేసి ఆదేశించారు. అమలాపురంఆర్‌డిఓను వారి డివిజన్‌లోగల తహశిల్దార్లు గ్రీవెన్స్‌కు ఉ.9.30 గంటలకు హజరు తీసుకోవాలని జాయింట్ కలక్టరు ఆదేశించారు.

**మీ కోసం ప్రజావాణికి అధికారులందరూ ఉ.9.30 గంటలకు హాజరు కావాలిః కలక్టర్**

ప్రతీ సోమవారం కలక్టరేట్‌లో జరిగే మీకోసం ప్రజావాణి కార్యక్రమానికి అధికారులు ఉ.9.30 గంటలకల్లా తప్పనిసరిగా హాజరు కావాలని జిల్లా కలక్టర్ కార్తికేయ మిశ్రా అధికారులను ఆదేశించారు. సోమవారం జరిగిన మీకోసం కార్యక్రమానికి కొన్ని శాఖల అధికారులు ఆలస్యంగా రావడం గమనించిన కలక్టర్ ప్రతీ జిల్లా అధికారి విధిగా సోమవారం ఉదయం 9 .30 గంటలకు హాజరవ్వాలని, ప్రభుత్వపరంగా నిర్దేశించిన ఈ కార్యక్రమానికి ప్రజా సమస్యలు పరిష్కారానికి ఆయా శాఖల అధికారులు అందుబాటులో ఉండాలని కలక్టరు ఆదేశించారు. సకాలంలో హాజరు కాని అధికారులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని కలక్టర్ హెచ్చరించారు .

ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ధ్యాన చంద్ర, డిఆర్ఓ ఎస్‌వీఎస్ సుబ్బలక్ష్మ, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

( సమాచార శాఖచే జారీ)